ప్రజాశక్తి
శుక్రవారం 24 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బల్లికురవలో పూర్తిగా నేలకొరిగిన మొక్కజొన్న

ముంచిన వాన

- అకాలవర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి
- లబోదిబోమంటున్న రైతన్న

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అకాల వర్షం ముంచేయడంతో రైతన్నలకు కన్నీరే మిగిలింది. అకాలవర్షంతో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లింది. పంటనూర్పిడి చేసిన మొక్కజొన్న, మిరప కల్లాలలో ఆరబెట్టగా గురువారం సాయంత్రం ఒక్కసారిగా మెరుపులు, ఉరుములతో ఈదురుగాలులతో వర్షం బీభత్సం సష్టించింది. దీంతో కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, మిరప పూర్తిగా తడిసిపోయాయి. కల్లాల్లో వర్షపు నీరు నిలిచింది.

మండల పరిధిలో నక్కబొక్కలపాడు, కొనిదెన, కొప్పరపాలెం, మల్లయ్యపాలెం, బల్లికురవ, గుంటుపల్లి, అంబడిపూడి, చెన్నుపల్లి, కొమ్మినేనివారిపాలెం తదితర గ్రామాలలో మొక్కజొన్న పైరు అధికంగా సాగు చేశారు. మొక్కజొన్న పంట కొంత కోత దశకు చేరుకోగా.. మరికొంత గింజ దశలో ఉంది. గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కురిసిన వానతో మొక్కజొన్న, మిరప, కంది, మునగ తదితర పంటలు పూర్తిగా నేలకొరిగాయి. ఈ ఏడాది వాతావరణం అనుకూలించి సకాలంలో వర్షాల పడి పంటలు బాగా పండాయని, అధిక దిగుబడులు వస్తాయన్న ఆనందాన్ని వర్షం తుడిచేసింది. ప్రభుత్వం స్పందించి పంటలు పరిశీలించి.. ▶ 2లో

వంకాయలపాడులో నేలకొరిగిన 120 ఏళ్ల చెట్టు

ఉప్పుకొటార్ల పేరుతో

ప్రభుత్వ భూమి ఆక్రమణ

- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- సెటిల్‌మెంట్ చేసే పనిలో పోలీసులు
- సూత్రధారుల్లో వైసీపీ, టీడీపీ నేతలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

'పార్టీలు ఏవైనా ప్రభుత్వ భూమే కదా ఆక్రమించేసుకుందాం' అంటున్నారు శింగరాయకొండలో వైసిపి, టిడిపి నేతలు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూము లపై కన్నేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ యథేచ్ఛగా ఆక్రమించేసుకుంటున్నారు. ఉప్పు ధరలు ఆకాశాన్నంటడంతో ఉప్పుకొటార్ల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి. శింగరాయ కొండ మండలం, బింగినపల్లి గ్రామంలో ఉప్పుకొట్టారు భూములపై తెలుగుదేశం నాయ కులు కన్నేశారు. మరోపక్క వైసీపీ నాయకులు ఆ భూములు తమవంటున్నారు. పట్టించుకోవలసిన అధికారులు చూస్తూ ఉండిపోతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సెటిల్మెంట్ పేరుతో తిప్పుకుంటున్నారు.

ఆక్రమణకు గురైన ఉప్పుకొట్టారు భూమి

బింగినపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 677, 684, 687లో ప్రభుత్వ భూములు 20 ఎకరాల వరకు ఉన్నాయి. ఈ భూములు తమవంటూ ఓ వైసిపి నాయకుడు ఏకంగా సాగు చేసుకుంటున్నారు. మరోచోట పక్కనే ఉన్న బకింగ్‌హామ్ కెనాల్‌ను అనుకొని ఉన్న ప్రభుత్వ భూములను ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎకరా 30 సెంట్లు ఆక్రమించుకొని.. ఆ భూమి తనదేనంటున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే గ్రామ సచివాలయంలో ఉన్న అధికారుల నుంచి మండల స్థాయిలో ఉన్న అధికారుల వరకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని పరిస్థితి ఇక్కడ ఉంది. గతంలోనే బింగినపల్లి గ్రామస్తులు ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్నారని స్పందన కార్యక్రమంలో చెప్పారు. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి. గత వారం రోజుల క్రితం ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడు బకింగ్ హామ్ కెనాల్‌ని ఆనుకొని ఒకటిన్నర ఎకరాలో ఉప్పు కొట్టారు చేస్తుంటే గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి అక్కడ పనులు చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ మరునాడే ట్రాక్టర్‌ను వదిలేశారు. ఆక్రమణదారులెవరనే విషయాన్ని పోలీసులు వదిలేసి.. ప్రతిరోజూ పోలీస్‌స్టేషన్లో వైసిపి, టిడిపికి చెందిన రెండు గ్రూపులనూ కూర్చోబెట్టి సెటిల్మెంట్ చేస్తున్నారన్న ప్రచారం మండలంలో జోరుగా సాగుతోంది. గత సంవత్సరం నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తులు బింగినపల్లి గ్రామంలో సముద్రం ఒడ్డున ఉప్పుకొటార్లు వేశారు. అప్పట్లో 'ప్రజాశక్తి'లో 'సముద్రపు ఒడ్డున రొయ్యల చెరువుల సాగు' పేరుతో కథనం ప్రచురించడంతో జిల్లా అధికారులు స్పందించి.. ఆ భూములు ఆక్రమించుకున్న వారిపై కేసులు నమోదు ▶ 2లో

ఏసీబీ వలలో ఎనర్జీ అసిస్టెంట్

- రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

ప్రజాశక్తి-మద్దిపాడు

గృహ నిర్మాణానికి మీటర్ బిగించే నిమిత్తం రూ.7 వేలు లంచం తీసుకుంటూ గుండ్లాపల్లి సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఏసీబీకి చిక్కిన ఘటన మండలంలోని గుండ్లాపల్లిలో గురువారం జరిగింది. గుండ్లాపల్లి సచివాలయ పరిధిలో ఎనర్జీ అసిస్టెంట్‌గా ఎం.చెన్నకేశవులు పనిచేసున్నాడు. అదే గ్రామానికి చెందిన కుంచాల మోహనరావు నూతనంగా గృహం నిర్మించుకొనేందుకు గృహ అవసరాలకు విద్యుత్ మీటర్ కావాలని అప్లికేషన్ సమర్పించారు. సదరు ▶ 2లో

పట్టుబడ్డ ఎనర్జీ అసిస్టెంట్ చెన్నకేశవులు

భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఎమ్మెల్సీ ఓటింగ్‌లో జిల్లా ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎమ్మెల్యేల కోటాలో ఉన్న ఎమ్మెల్సీ భర్తీకి గురువారం నాడు అసెంబ్లీ కమిటీ హాలులో పోలింగు జరిగింది. జిల్లా ఎమ్మెల్యేలు అందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ సహా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరూ ఓటేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నాలుగుస్థానాల్లో తెలుగుదేశం, 8 స్థానాల్లో వైసిపి గెలిచిన సంగతి తెలిసిందే. జిల్లా విభజన జరిగాక జిల్లాలో తెలుగుదేశం పార్టీ నుంచి కొండపి ఎమ్మెల్యే వీరాంజనేయస్వామి ఒక్కరే మిగిలారు. మిగిలిన ముగ్గురూ కరణం బలరాం, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు బాపట్ల జిల్లాకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో అందరూ పార్టీలపరంగా ఓటేశారు. పార్టీల నుంచి ఓటు తారుమారు కాకుండా విప్‌లు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ నుంచీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అనురాధ అనే మహిళా నేతను పోటీలో పెట్టారు. ఇక ఓటింగ్ సందర్భంగా అధినేత చంద్రబాబు ఇంటి వద్ద ఎమ్మెల్యేలు అందరూ ఉన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణతో జిల్లా ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడారు. ఓటింగ్‌పై అక్కడ చర్చ సాగింది. ఏదేమైనా జిల్లా ఎమ్మెల్యేలు అందరూ ఓటింగులో పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ వేయడంతో టిడిపి అభ్యర్థి అనురాధ విజయం సాధించారు. ఈ విజయం పట్ల తెలుగుదేశం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టిడిపి అభ్యర్థి విజయం పట్ల ఆ పార్టీ నేతల హర్షం

చంద్రబాబు నివాసం వద్ద బాలకృష్ణతో ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు

భగత్‌సింగ్ బలిదానం స్ఫూర్తిదాయకం

- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్
- విప్లవ యువ కిశోరాలకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భగత్‌సింగ్ బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభ గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. తొలుత భగత్ సింగ్, చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పూలమాల వేసి.. నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. నాడు సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. నేడు కేంద్రంలోని బిజెపి పాలకులు స్వదేశీ నినాదానికి తూట్లు పొడిచి.. సామ్రాజవాద శక్తుల వద్ద సాగిల పడుతున్నారన్నారు. దేశ సంపదను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని, మరోవైపు ప్రజల మధ్య మత విభజన తీసుకొచ్చి చిచ్చు పెడుతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పని చేస్తామని, కార్మికవర్గ నాయకత్వంలో సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.కె.మాబు, జివి.కొండారెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాం, తోట తిరుపతిరావు, కంకణాల రమాదేవి, వి.బాలకోటయ్య, ప్రజాసంఘాల నాయకులు కెఎఫ్.బాబు, ఏ.సువర్ణరాజు, షేక్ షమ్మీ, జి.రవికుమార్, షేక్ అమీర్ పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి- కొత్తపట్నం

భూముల రీసర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని పాదర్తి, మోటుమాల గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వేను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూముల రీసర్వే పురోగతిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులు సాగు చేస్తున్న ఉప్పు కొట్టార్లను ఆసక్తిగా పరిశీలించారు. ఉప్పు సాగు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప్పు రైతుల సమస్యలను, అవసరాలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఉప్పు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పండించిన ఉప్పును నిల్వ చేసుకోవడానికి తగిన వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రైతుల కోరారు. గ్రామంలో అక్రమంగా రొయ్యల చెరువును తవ్వారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా ఏర్పాటు చేసిన చెరువులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, ఒంగోలు తహశీల్దారు మురళి ,కొత్తపట్నం తహశీల్దారు బివి. రమణారావు, విఆర్‌ఒ జిలాని ఉప్పు రైతులు పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

విద్యార్థులకు అభినందనలు

మార్కాపురం : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోన్ ఇటీవల విడుదల చేసిన రైల్వే గ్రూప్-డి ఉద్యోగ ఫలితాల్లో మార్కాపురంలోని నేతాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (నైస్) నందు శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు నేతాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు కె.కాశిరెడ్డి తెలిపారు. దూదేకుల ఖాదర్‌వలి, వాడకొప్పుల నాగ అంజయ్య ట్రాక్ మెయింటైనర్ ఉద్యోగాలకు ఎంపికయ్యా రన్నారు. చవ్వా వెంకటగిరిబాబు పాయింట్స్‌మెన్ ఉద్యోగానికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, రమణారెడ్డి, గౌతమ్, నబీ, ఫణికుమార్, ఫణీంద్రారెడ్డి, నాగరాజు అభినందించారు.

స్వచ్ఛ సంకల్పంపై శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్న స్వచ్ఛ సంకల్పంపై గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం డిఎల్‌పిఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పొడి చెత్త, తడి చెత్తలను వేరువేసి వర్మీకంపోస్టు ఎరువులు తయారు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సర్పంచి రామావత్ అరుణాబాయి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఇఒఆర్‌డి రామసుబ్బారెడ్డి, పాపినేనిపల్లి, అర్థవీడుకు చెందిన సర్పంచులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛ భారత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ కంటిహాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో నూతనంగా ఏర్పాటు చేసిన అమత కంటి వైద్యశాలను జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జున రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, వరికూటి అమతపాణి, వైసిపి నాయకులు వాకా వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని ఆర్‌ఎల్‌పురంలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ వై. సుధాకరసూరి,ప్రధానోపాధ్యాయులు దయామణి దంపతులు విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఇఒ తనిఖీ

కంభం రూరల్ : ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని ఎంఇఒ బి. మాల్యాద్రి తెలిపారు. స్థానిక కపామత పాఠశాల, గౌతమ్ స్కూల్, శ్రీ వెంకటేశ్వర అన్ ఎయిడెడ్ పాఠశాలను ఎంఇఒ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం మండల పరిది.లోని అన్ని ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలు 2023-24 విద్యా సంవత్సరానికి 25 శాతం సీట్లను బలహీన వర్గాలకు చెందిన విద్యా ర్థులకు కేటాయింపు చేయాలన్నారు. సంబధిత వివరాలను నోటీసు బోర్డులో తప్పనిసరిగా అందు బాటులో ఉంచాలన్నారు. అన్ని పాఠశాలలో ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు మురళీమోహన్, రామలింగయ్య, శైలజ పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A NO: 86/2021
I.A NO: 351/2016
O.S NO: 51/1997

ముద్దపాటి అప్పారావు వగైరా ....పిటీషనర్స్

వర్సెస్

ముద్దపాటి కాశయ్య వగైరా ..... రెస్పాండెంట్స్

నోటీస్

TO
R12) నాదెండ్ల శివప్రసాద్ తండ్రి నారయ్య
R13) నాదెండ్ల హరిబాబు తండ్రి నారయ్య
ఇద్దరు నివాసం కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం.

పై పిటిషన్ లో చనిపోయిన ఏడవ రెస్పాండెంట్ కు వారసులను చేర్చమని పిటీషన్ దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా 03-04-2023 తేదికి వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10:30 నిముషాలకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

అద్దంకి
తేది : 23.3.23

కరి రామకృష్ణారావు, బి.ఏ,ఎల్.ఎల్.బి
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, అద్దంకి

ప్రభుత్వ భూమి ఆక్రమణ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఇప్పుడు ఏకంగా ఉప్పుకొట్టారు భూములను ఆక్రమించుకొని.. తెలుగుదేశం, వైసిపి నాయకులు నీకు సగం.. నాకు సగం అంటూ పంచుకొనే పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ అధికారులు మాత్రం ఈ భూములు తమవి కాదని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సాల్ట్ సొసైటీ భూములని.. తప్పించుకునే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. కేంద్రందైనా, రాష్ట్రందైనా.. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని బహిరంగంగా సాగు చేస్తుంటే అధికారుల మౌనం దాల్చడం వెనుక రూ.లక్షలు చేతులు మారాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ప్రత్యేక దష్టి పెడితే ఈ భూములే కాకుండా ఇంకా ప్రభుత్వ భూములు ఈ ప్రాంతంలో ఎవరు చేతుల్లో ఉన్నాయో అనేది వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ముంచిన వాన

(మొదటిపేజీ తరువాయి)

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వంకాయలపాడులో భారీ వర్షం

ఇంకొల్లు రూరల్: మండలంలోని వంకాయలపాడులో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి సుబ్బారెడ్డిపాలెం గ్రామం రోడ్డులోని 120 సంవత్సరాల నాటి భారీ చెట్టు నేలకొరిగింది. దీంతో సుబ్బారెడ్డిపాలెం-వంకాయలపాడుకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం ధాటికి నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మొక్కజొన్న పంట నేలకొరిగింది. మిర్చి పొలాల్లో నీరు నిలిచి రైతులు లబోదిబోమంటున్నారు.

ఏసీబీ వలలో ఎనర్జీ అసిస్టెంట్

(మొదటిపేజీ తరువాయి)

మీటరు మంజూరుకు చెన్నకేశవులు రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు చివరికి రూ.7 వేలకు ఒప్పందం చేసుకున్నాడు. అనంతరం గుంటూరు ఏసీబీ వారిని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో గురువారం గ్రామంలోని ఎన్‌టిఆర్ బొమ్మ వద్ద మోహనరావు వద్ద చెన్నకేశవులు నగదు తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్‌పి టివి.ప్రతాప్‌కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు అడిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 14400కి ఫోన్ చేయాలని కోరారు. దాడుల్లో ఎస్‌ఐలు ఎన్.ఎన్.అపర్ణ, శ్రీనివాస్, సిహెచ్ శేషయ్య పాల్గొన్నారు

'గజ్జలకొండ'కు ఉత్తమ అవార్డు

కొమరోలు : కొమరోలుకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ గజ్జలకొండ శ్రీనివాస్ ఉత్తమ శిశు వైద్యుడు అవార్డు అందుకున్నారు. కోవ్యాక్సిన్ ప్రొడ్యూసర్, భరత్ బయోటెక్ ఎమ్‌డి డాక్టర్ కష్ణ ఎల్ల చేతుల మీదుగా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.

CHIMAKURTHY MUNICIPALITY

E.procurement Tendar Notice Roc.No.417/2018E1, Dt: 23-03-2023

Sl.No	NIT No	Grant	NAME OF THE WORK	Est Cost inRs In lakshs
1	2	3	4	5
1	IFB No. 37/CNP/22-23	Funds	Grant Chimakurthy Municipality General fund-2022-23/ any special grant for office building Campletion of Ground floor office Building all aspects for Chimakurthy.(2nd Call)	85.00
			Total	85.00

Bid Document Download start Date : 23-03-2023 at 2.00 PM
Bid Document Download end Date : 29-03-2023 at 4.00 PM
Late Date & Time Receipt of Bids : 29-03-2023 at 4.30 PM
Price Bid Opening Date : 29-03-2023 at 5.00 PM
Fuether Details can be seen at "e" procurement Market Place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Chimakurthy Municipality,Chimakurthy, Andhara pradesh

Ph : 8008559286

Commissioner
Chimakurthy Municipality

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, మల్లంపేట గ్రామం వల్లపునేని కొండయ్య గారి కుమారుడు వెంకటస్వామి అను వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయుట ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పల్నాడుజిల్లా, నరసరావుపేట మండలం, జొన్నలగడ్డ గ్రామ వాస్తవ్యులు నల్లపాటి ఆంజనేయులు (లేటు) గారి భార్య నల్లపాటి సరస్వతి గారి స్వార్జితపు ఆస్తియై ఆమె సర్వహక్కులతో అనుభవించుచూ ఉన్న ఆస్తి అయినందున తేది 15-08-2011న నా క్లయింటు అయిన వల్లపునేని వెంకటస్వామి ససాక్ష్యంగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి విక్రయ ఖరారు అగ్రిమెంటుని వారి నుండి పొంది ఉన్నారు. షెడ్యూలు ఆస్తికి సంబంధించి కోర్టులో కేసు పెండింగు ఉన్నందున కేసు పరిష్కారం అయిన తదుపరి కోర్టు ద్వారా స్వాధీనం పొందిన పిదప కొరవ క్రయధనం నా క్లయింటు వద్ద నుండి తీసుకొని, నా క్లయింటు పేరగానీ, నా క్లయింటు కోరిన వారి పేరగానీ రిజిష్టర్ చేసి ఇచ్చేలాగున అగ్రిమెంటులో పొందుపరచటం జరిగినది. తదుపరి సదరు నల్లపాటి సరస్వతి తేది 11-12-2019న కోర్టు ద్వారా స్వాధీనం పొంది నా క్లయింటు పేర తేది 15-08-2011న వ్రాసి ఇచ్చిన ఖరారు అగ్రిమెంటుని దాచిపెట్టి దరిశి మండలం, రాజంపల్లి గ్రామ వాస్తవ్యులు వజ్జా సుబ్బారావు గారి కుమారుడు వజ్జా శ్రీనివాసరావుకి షెడ్యూలు ఆస్తిలో ఎ. 2-75 సెంట్లు మరియు దరిశి మండలం, దరిశి పట్టణ వాస్తవ్యులు మానం సుబ్బారావు గారి కుమారుడు మానం రామాంజనేయులుకి ఎ.1-50 సెంట్లు తేది 09-09-2021న అమ్మినట్లు దురుద్దేశంతో వారి పేర్లతో తప్పుడు విక్రయ దస్తావేజులు రిజిష్టరు చేసి ఇచ్చినట్లు నా క్లయింటుకి తెలియ వచ్చినందున నా క్లయింటు పై వారి ముగ్గురు మీద శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు దావా నెం. ఒ.ఎస్. నెం. 8/2023 దాఖలు చేయడం జరిగినది. దావాతో పాటు దావా పరిష్కారం అయ్యేంత వరకు ఎలాంటి లావాదేవీలు షెడ్యూలు ఆస్తిపై జరుపుటకు ఆస్కారం ఇవ్వవద్దని ఐ.ఎ.నెం. 18/2023 పిటీషన్‌ని కూడా దాఖలు చేయటం జరిగినది. ఇట్లుండగా పై వారు మా క్లయింటుకి నష్టం కలుగజేయవలెననే ఉద్దేశంతో కొన్ని తప్పుడు దస్తావేజులు సృష్టించి షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు అమ్మచూపుచున్నారని నా క్లయింటుకి తెలియ వచ్చినది. షెడ్యూలు ఆస్తి పై దావా నెం. ఒ.ఎస్.నెం. 18/2023 కోర్టులో పెండింగులో ఉన్నందున ఎవరైననూ కొనుగోలు చేసిన యెడల అట్టి వారిపై తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు మరియు అందులకు అగు ఖర్చులకు మీరే బాధ్యత వహించగలరని ఖండితంగా ఈ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, దరిశి సబ్ రిజిస్ట్రారు, దరిశి మండలం, రాజంపల్లి గ్రామ సర్వేనెం. 23 రు దాఖలా మెట్ట పూరా య. 8-50 ట్లలో వ్యష్టిన య. 4-25 ట్ల భూమికి హద్దులు :-

తూర్పు : పొదిలి టు దరిశి రోడ్డు
దక్షిణం : దామా చిన్న చలమయ్య గారి భూమి
పడమర : ఉన్నం కోటయ్య గారి భూమి
ఉత్తరం : వీరమాసు లింగమ్మ గారి భూమి

ఈ హద్దులలోని య. 4-25 సెంట్ల భూమిన్నీ మామూలు దారి హక్కులతో సహా

స్థలం : దరిశి
తేది : 23.03.2023

ఇట్లు
GADDI SRINIVASULU
M.A., LL.B.. ADVOCATE,
DARSI, Prakasam District.
Cell : 9441125875

రోస్టర్ వెరిఫికేషన్ ప్రక్రియలో..

ఏడీ, సీనియర్ అసిస్టెంట్లకు జెసి అక్షింతలు

చీవాట్లు తిన్నా తీరు మార్చుకోని వైనం ● నేడో రేపో నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు

ప్రజాశక్తి-వేటపాలెం

జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వైఫల్యం.. వెరశి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వికలాంగుల ఉద్యోగాల ఖాళీలను గుర్తించే ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోంది. వీరి నిర్లక్ష్యం కారణంగా జిల్లాలోని సుమారు లక్ష మంది వికలాంగ నిరుద్యోగుల ఆశలు అడియాశలయ్యాయి. యాభై సంవత్సరాల వయసు లోనూ వికలాంగుల కోటాలో ఉద్యోగం వస్తుందని వెయ్యి కళ్లతో ఎదురు చూపులు చూస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఎప్పటి మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తూతూ మంత్రంగానే రోస్టర్ వెరిఫికేషన్ ముగిస్తున్నారు. ఈ విషయం గురించి తెలుసుకొన్న వికలాంగ సంఘాల నాయకులు ఏడి కార్యాలయం చుట్టూ కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు, జెసిలకు అర్జీల రూపంలో సమస్యను తెలియపరిచారు. జరుగుతున్న అన్యాయంపై గగ్గోలు పెడుతున్నా కనికరం చూపాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారు. ఈ విషయం గురించి ఈ నెల నాలుగో తేదీన ప్రజాశక్తి 'రోస్టర్ వెరిఫికేషన్ ప్రక్రియకు వైకల్యం' శీర్షికతో కథనం ప్రచురించి నిర్లక్ష్యాన్ని ఎండగట్టింది. స్పందించిన బాపట్ల జాయింట్ కలెక్టర్.. ఏడి అర్చన, సీనియర్ అసిస్టెంట్ రవితేజలకు అక్షింతలు వేశారు. అపాయింట్‌మెంట్ అధికారులు రోస్టర్ రిజిస్టర్‌తో రాకపోతే తాము మాత్రం ఏం చేయగలమని రుసరుసలాడుతున్నారు. వెరిఫికేషన్ చేసే అధికారులు పిలవాలి అని ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ

వచ్చినా ఖాళీలు చాల్లే.. ఇక నోటిఫికేషన్ వేసేద్దాం అనే ధోరణిలో సంబంధిత అధికారులు ఉన్నారు. జిల్లాలో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల వెరిఫికేషన్ చేయడానికి ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా ఉన్నా సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఈ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించడానికి గ్రూప్-4కి కలెక్టర్ ఛైర్మన్, క్లాస్-4కి జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా, ఏడి కన్వీనర్‌గా ఇతర శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరించి భర్తీ చేయాలి. అదే విధంగా రోస్టర్ వెరిఫికేషన్ కలెక్టర్ ఆదేశాల మేరకు చాంబర్‌లో నిర్వహించాలి. కలెక్టర్ ఎలాంటి ఉత్తర్వులూ ఇవ్వలేదనే సాకుతో అంతా నా ఇష్టం అంటూ సీనియర్ అసిస్టెంట్ వ్యవహరిస్తున్నాడని వికలాంగల సంఘాల నాయకులు విమర్శిసున్నారు. ఇప్పటికైనా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జరుగుతున్న రోస్టర్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగేవిధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఐ అండ్ పిఆర్ సిబ్బంది తెచ్చిన రిజిస్టర్‌లో రోస్టర్ వెరిఫికేషన్ నిర్వహణ తీరు ఇలా..

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం టంగుటూరు దక్షిణ బైపాస్ ఫై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ప్రియాంక లారీ కాటా వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తపట్నం మండలం క్రాంతినగర్‌కు చెందిన సింగుతోలు వెంకటేశ్వర్లు(24) సింగరాయకొండ వైపు నుంచి ఎపి26ఎఎఫ్ 0997 నెంబరు గల ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామం కొత్తపట్నం వెళుతున్నాడు. ఈ సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా వెళుతున్న గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో యువకుడు వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా, సిబ్బంది ఏడుకొండలు, అనిల్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వాహనాన్ని గుర్తించేందుకు ఆ సమీపంలోని సిసి కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ ఖాదర్‌బాషా పేర్కొన్నారు. సంఘటనపై టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలో పడిన గేదె

'5జి' గుంతలో పడి గేదెలకు గాయాలు

ప్రజాశక్తి-తర్లుపాడు

రోడ్డు మార్జిన్‌లో తీసిన గుంతల్లో పడి రెండు పశు వులు గాయాలపాలైన సంఘటన మండలంలోని తుమ్మలచెరువు గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకుంది. విషయాన్ని గమనించిన స్థానిక రోడ్డు మార్జిన్‌లో 5జి కేబుల్ కోసం గుంత తీస్తున్న సూపర్‌వైజర్‌కు తెలియజేయడంతో ప్రొక్లెయిన్ ద్వారా పశువులకు బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ఒక గేదె ప్రాణాపాయ స్థితిలో ఉండగా మరో గేదెకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ పశువులు మార్కాపురం మండలం చెన్నరాయునిపల్లెకు చెందిన రాజమ్మకు చెందిన గేదెలుగా గుర్తించారు. ఆమె సంఘటన స్థలానికి వచ్చి గేదెలను ట్రాలీ ఆటోలు తమ గ్రామానికి తీసుకెళ్లారు. 5జి లైన్ పంచాయతీరాజ్ రోడ్డుకు ఆనుకొని తుమ్మలచెరువు నుంచి కలుజువ్వలపాడు వరకు ప్రొక్లెయిన్ ద్వారా గుంత తీసున్నారు. ఈ క్రమంలో తారు రోడ్డు కూడా దెబ్బతింది. ఈ రోడ్డు పక్కన ఉన్న చెట్లు కూడా ధ్వంసం అయ్యాయి. పంచాయతీరాజ్ డిఇ చిలుకూరి శ్రీధర్‌రెడ్డిని వివరణ కోరగా అది మార్జిన్‌కు దూరంగా ఉన్నందున్న తమకు ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ఈ పైపులైన్ గుంతతీసే సమయంలో రోడ్లు దెబ్బతినడంతోపాటు వాహనచోదకులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎంపీడీవో రాధాకృష్ణకు జగనన్న స్వచ్ఛ అవార్డు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణతో జగనన్న స్వచ్ఛ సంకల్పానికి కృషి చేసిన ఐటీసీ సంస్థ అవార్డులు ప్రకటించింది. గురువారం నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఉత్తమ అధికారిగా బాపట్ల ఎంపీడీవో రాధాకృష్ణకు అవార్డు అందజేశారు. ఐటీసీ అవార్డు అందుకున్న ఎంపీడీవో రాధాకృష్ణను బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు పలువురు ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. అదేవిధంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం అవార్డు గ్రహీతలైన మూల పాలెం గ్రామ సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్, ముత్తాయపాలెం పంచాయతీ కార్యదర్శి ఝాన్సీలక్ష్మి, అప్పికట్ల ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్ కుమార్, భర్తిపూడి వాలంటీర్ రాజేష్, ఈస్ట్ బాపట్ల క్లాప్‌మిత్ర కృష్ణబాబులను సన్మానించారు. కార్యక్రమంలో ఇఓఆర్‌డి పులి శరత్ బాబు, కార్యాలయ పాలనాధికారి రజని, సిబ్బంది పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచులు

పోలీసుల అదుపులో గంజాయి ముఠా

ప్రజాశక్తి-మార్టూరు రూరల్: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు వివిధ మార్గంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందితులు పోలీసుల తనిఖీల్లో అడ్డంగా దొరికిపోతున్నారు. గతవారం కారులో తరలిస్తున్న గంజాయిని పోలీసులు సినీఫక్కీలో వెంటాడి 140 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా గురువారం మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు రోజువారి తనిఖీల్లో భాగంగా నిఘా ఉంచారు. ఈ క్రమంలో విశాఖపట్నం నుంచి జిప్సం లోడుతో కర్ణాటక రాష్ట్రం బెల్గాం వెళ్తున్న లారీని పోలీసులు ఆపి తనిఖీలు చేయగా లారీ అడుగు భాగంలో తరలిస్తున్న సుమారు 180 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. లారీలోని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-పంగులూరు

ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలపై, ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని, హౌసింగ్ పీడీ, పంగులూరు మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, హౌసింగ్ పీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ, ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ అధికారులు, వారి ద్వారా ప్రజలకు అందే సేవలను పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ప్రజలు సిబ్బంది వద్దకు వచ్చి పథకాలను గురించి అడిగితే తెలియదు అనే సమాధానం రాకూడదన్నారు. కొంతమంది అధికారులను వారు పనిచేసే శాఖలో పథకాలకు, ఎలా దరఖాస్తు చేసుకోవాలో అడిగారు. అధికారుల దగ్గర నుంచి సరైన సమాధానం రాకపోవడంతో, వారిపై పిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు తూర్పు కొప్పెరపాడు గ్రామంలో సచివాలయాన్ని, హెల్త్ సబ్ సెంటర్‌ను, అంగన్‌వాడీ కేంద్రాన్ని, పరిశీలించి అనంతరం సచివాలయంలో సిబ్బందితో మాట్లాడారు.

అంగన్‌వాడీ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-సంతమాగులూరు

అంగన్‌వాడీ సెంటర్లలో జరుగుతున్న సుస్థిర లక్ష్యాలను ప్రతివారం ఐసిడిఎస్ సిబ్బంది పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారి ఎస్ రాజేష్ తెలిపారు. గురువారం మండలంలోని గురిజేపల్లి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని లబ్ధిదారులను గుర్తించి రివ్యూ చేసుకొని తమ లక్ష్యాలను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎనీమియా, స్టంటింగ్, మాల్ మ్యారీషడ్, ఐదు సంవత్సరాలు పిల్లలు, గర్భిణులను గుర్తించి హెల్త్ కేర్ ద్వారా ట్రీట్మెంట్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం సాంబశివరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నిర్మల్ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించండి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మధ్యాహ్నం భోజన పథకంలో ఇలాంటి అవకతవకలకు పాల్పడకుండా విద్యార్థులకు రుచికరమైన ఆహారంతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని డిఎల్‌పిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, తహశీల్దారు సీతారత్నం సూచించారు. గురువారం మండల పరిధిలోని వల్లాపల్లి, బల్లికురవ డిఎల్‌పిఓ, ఉప్పుమాగులూరు ఎంపీడీవో, కొత్తూరు తహశీల్దారు తదితరులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాల్లోని రికార్డులు పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ఉండే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. అనంతరం జగనన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లను వారు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులు చొరవ చూపాలన్నారు. ఈఓపిఆర్డి సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి మృతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు భట్టిప్రోలు సెక్టార్‌లో భట్టిప్రోలు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి(53) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె మృతదేహానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ మణిలాల్, కె ఝాన్సీ, మండల సిఐటియు నాయకులు జి సుధాకర్ మరియు ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం సానుభూతిని తెలియజేశారు. ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు: జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని డిఆర్‌డిఏ పిడి బి అర్జునరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సచివాల య సిబ్బందికి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా ద్వారా రూ.35 వేలు రుణం అందిస్తుం దని, అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి రుణం మంజూరు చేయించి, గృహ నిర్మాణాలు ప్రారంభించే విధంగా చూడాలని అన్నారు. మరో వారం రోజుల తరువాత ఇదే రీతిలో సమీక్ష ఉంటుందని, ఆలోగా గృహ నిర్మాణాల్లో పురోగతిని చూపించాలని, సంబం ధిత అధికారులకు ఘాటుగా హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ ఆర్ సౌమ్య, పిఆర్ ఏఈ రామచంద్రరావు, ఏపిఎం శోభన్ తదితరులు ఉన్నారు.

బాపట్లలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాహుల్‌గాంధీ అరెస్టు పట్ల నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. గురువారం బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డి దేవరాజు ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో నడిరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, బక్కా రోశయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

మాజీ మంత్రికి నివాళి

ప్రజాశక్తి-యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలోని మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు ఘాట్ వద్ద ఆయన వర్ధంతి సందర్భంగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన పెదనాన్న పేద ప్రజలకు అండగా ఉండేవారని, అదే విధంగా తాము కూడా పేదలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామ కూడలిలో ఉన్న హనుమంత రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో యద్దనపూడి మాజీ ఎంపిపిలు గొట్టిపాటి వెంకట సుబ్బయ్య, గొట్టిపాటి రాంబాబు, వైసిపి నాయకుడు గొట్టిపాటి భరత్ కుమార్, నాయకులు ముప్పవ రాంబాబు, వెంకటరావు, శ్రీరామమూర్తి, వలేరు బాలకోటేశ్వరరావు, వీరేంద్ర, జాగర్లమూడి సుబ్బారావు, హనుమంతరావు అభిమానులు, రెండు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న చైతన్య

ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్: దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా గ్రామ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలను ఏర్పాటుచేసి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటికే తీసుకువచ్చి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని శావ్‌నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కూకట్లపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉత్సాహంగా నడిచారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. చైతన్య మాట్లాడుతూ మరో ఏడాదిలో జరగనున్న ఎన్నికల్లో మరొకసారి ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య, వైస్ ఎంపీపీ ఇపుల వెంకటసుబ్బారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేకు శ్రీను వలి, ప్రచార కమిటీ అధ్యక్షుడు టి నరేష్, దివ్య, రామాంజనేయులు, రామిరెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన పోరాటం

- వీఆర్వో డిస్మిస్, విశ్రాంత తహశీల్దారుకు పెన్షన్‌లో కోత
- అధికారులపై చర్యలకు పుష్కర కాలపు పోరాటం
- మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు వేడుకోలు
- వందసార్లకు పైగా వినతులు - సమాచార హక్కు చట్టం వినియోగం

ప్రజాశక్తి-బల్లికురవ

మండలంలో అవినీతి అధికారులకు వ్యతిరేకంగా 12 సంవత్సరాలు సాగించిన సుదీర్ఘ పోరాటం చివరకు విజయం సాధించింది. ఈ సంఘటన వేమవరం గ్రామ రెవెన్యూ కేంద్రంగా జరిగింది. 2011లో గ్రామానికి చెందిన చింతనిప్పుల హనుమంతరావు తాలూకు భూమి సర్వే నెంబరు 24లో 15.82 ఎకరాల భూమి దీనికి కేంద్రమైంది. హనుమంతరావు వృత్తి రీత్యా హైదరాబాదులో నివాసం ఉండటంతో గ్రామంలోని పెద్దల ముసుగులో ఉన్న కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఇతరులకు కట్టబెట్టేందుకు రికార్డులను తారుమారు చేసిన ఘటన 2011లో జరిగింది. అప్పటి వీఆర్వో తన్నీరు వెంకమ్మరాజు, తహశీల్దారు వై సుబ్బలక్ష్మి కీలకపాత్ర పోషించారు. సదరు భూమి గ్రామానికి చెందిన తొమ్మిది మంది ఆధీనంలో ఉన్నట్లు పొజిషన్ సర్టిఫికెట్లను అధికారులు సృష్టించారు. దాంతో ఆ భూమి తమకే దక్కాలని గ్రామానికి చెందిన తొమ్మిది మంది కోర్టుకు వెళ్లారు. భూ వివాదం విషయమై తన వద్ద ఉన్న రిజిస్టర్ పత్రాలతో భూ యజమాని హనుమంతరావు స్థానిక తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగారు. అధికారులు స్పందించకపోవడంతో ఆర్‌డిఒ, కలెక్టర్‌లకు వందసార్లకు పైబడి వినతులు ఇచ్చారు. అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా వందసార్లు సమాచారం సేకరణకు ప్రయత్నం చేశారు. 2012లో అప్పటి కలెక్టర్ అనిత రాజేందర్ ప్రాథమిక విచారణ నిర్వహించి అధికారులు తప్పు చేసినట్లు నిర్ధారించారు. వీఆర్వో వెంకమరాజును సస్పెండ్ చేశారు. తహశీల్దారు సుబ్బలక్ష్మికి మేజర్ పనిష్మెంట్ ఇవ్వాలని పై అధికారులకు నివేదించారు. 2013లో కలెక్టర్ విజయ్ కుమార్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సుబ్బలక్ష్మిని బదిలీ చేశారు. తప్పు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ హనుమంతరావు కమిషనర్ స్థాయి వరకు వివిధ రూపాలలో వినతులు ఇచ్చారు. ప్రభుత్వం సమగ్రంగా తగిన సమాచారం ఇవ్వాలంటూ స్థానిక తహశీల్దారును ఆదేశించింది. 2014 నుంచి19 వరకు స్థానిక అధికారులు సమాచారం ఇవ్వడంలో అలసత్వం చూపారు. రాజకీయ నాయకుల ద్వారా సంబంధిత అధికారులను కాపాడే ప్రయత్నం చేశారు. వీఆర్వో వెంకమ రాజును ఉద్యోగ నిర్వహణలో పలు వివాదాల కారణంగా రెండుసార్లు సస్పెండ్ చేశారు. 2021లో జాయింట్ కలెక్టర్ మురళి విచారణ నిర్వహించి తప్పును నిర్ధారించి సంబంధిత ఫైలును రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఫైలును పరిశీలించిన రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఈ నెల 21 మంగళవారం సంబంధిత వీఆర్వో వెంకమరాజును డిస్మిస్ చేస్తూ, విశ్రాంత తహశీల్దారు సుబ్బలక్ష్మి పింఛన్‌లో కోత విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 12 సంవత్సరాల పాటు ఒత్తిళ్లు, బెదిరింపులు, అవమానాలు ఎదురైనా చివరికి న్యాయం గెలిచిందని, అధికారులపై చర్యలు తీసుకోవడం ఆహ్వానించదగిన పరిణామమని భూ యజమాని హనుమంతరావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చట్టానికి లోబడి పని చేయాలని, మరొకరికి అన్యాయం జరిగేలా వ్యవహరించకూడదని హితవు పలికారు.

పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

సోదర భావం పెంపొందించేదే రంజాన్: గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన రంజాన్ మాసం పాకెట్ (జేబు) క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషిలోని బలహీనతలను, స్వార్థ భావాలను తుడిచిపెట్టి, వాటి స్థానంలో క్రమశిక్షణ, సేవాగుణం, సోదర భావాలను పెంపొందించేదే రంజాన్ ఉపవాస దీక్షా మాసమని 'పవిత్ర దివ్య ఖురాన్' గ్రంథం అవతరించిన మాసం రంజాన్ మాసం అని తెలిపారు. రేపటి నుంచి నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాసాలు ప్రారంభించబోయే ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ కరుణతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, మైనారిటీ సెల్ కార్యదర్శి బాజీ మసూద్, అద్దంకి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు కరిముల్లా, మీరావలి, రఫీ, ఖాదర్ బాషా, ముస్తఫా, పాంటింగ్, మూకిటి శివ, నన్నెవలి, మైనారిటీ సెల్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: వేగేశన

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

ఉగాది రోజున పిట్టలవానిపాలెం మండలం పసుపుమయంగా మారింది. బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రజల్లోకి వెళ్లటానికి ఉగాది పర్వదినాన్ని ఎంచుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటలకు అల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం కార్యకర్తలతో భారీ ర్యాలీగా కొత్తపాలెం పరిధిలోని అలుమర్లవారిపాలెం బయలుదేరారు. అక్కడ నుంచి ఇంటింటికీ తెలుగుదేశం, మీ మాట నా బాట కార్యక్రమం ప్రారంభించారు. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రతి ఇంటికీ తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో గురువారం మండల పరిధిలోని కొత్తపాలెంలో కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి గడపను ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ విధానాలు, బాపట్ల అభివృద్ధికి తన ఆలోచనలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఇంటింటికీ తెలుగుదేశం, మీ మాట-నా బాట కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలిపిన నారా చంద్రబాబు నాయుడు విజన్, పరిపాలన దక్షతను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కష్టానికి మారుపేరైన మహిళామణులను గౌరవిస్తూ వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకొనే సంచిని మరియు నా గురించి తెలియజేసే ఒక కరపత్రాన్ని అందించి వారి ఆశీర్వచనాలు అందుకుంటున్నట్లు నరేంద్రవర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, ముసలయ్య, యూనిట్ గ్లోరి, భూపతిరావు, బుల్లయ్య, వెంకట రామరాజు, మీరా, సైదా, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పసుపు కుంకుమ సంప్రదాయబద్ధంగా అందజేస్తున్న టీడీపీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర

బీసీ కులగణన జరగాలి

- మా ఓట్ల ప్రకారం మాకు సీట్లు ఇవ్వాల్సిందే
- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

మా ఓట్ల ప్రకారం మాకు సీట్లు ఇవ్వాల్సిందేనని బహుజన కులాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం బాపట్ల పట్టణంలో ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన బీసీ కులాల దళిత గిరిజన మైనార్టీ వర్గాల సామాజిక రాజకీయ స్థితిగతులపై ఇష్టా గోష్టి చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా బిసి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు (మేధా శీను) పర్యవేక్షణలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్ వెంగళరావు యాదవ్ మాట్లాడారు. ఓటర్లలో 15శాతం లోపు ఉన్న అగ్రకులాలు 73శాతం రిజర్వేషన్లు పొందుతున్నారు. 85 శాతం ఉన్న బహుజనులు 27శాతం రిజర్వేషన్ మాత్రమే రిజర్వేషన్ పొందుతున్నారని, దీనిపై బీసీలకు పూర్తి స్థాయిలో అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. కుల జనగణన నిర్వహించి జనాభా

మాట్లాడుతున్న బీసీ నాయకులు

ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు నేతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీహార్, ఒరిస్సా, రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్ర రాష్ట్రంలో కుల జనగణన నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు పదవులు ఇచ్చి అధికార పగ్గాలు వారి చేతుల్లోనే పెట్టుకుంటున్నారన్నారు. బీపీ మండల్ కమిషన్ సిఫార్సులు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 50శాతం పైగా రిజర్వేషన్ కల్పించాలన్నారు. జస్టిస్ రోహిణి కమిటీ సిఫార్సులు బహిర్గతం చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. బిసి వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వ విధానాలపై విరుచుకు పడ్డారు. పలు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం నిధులను వారికి అందాల్సిన నిధులను వారి దరి చేరనీయకుండా ప్రభుత్వమే స్వాహా చేసిందని నాయకులు విమర్శించారు. సమావేశానికి డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీ బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే పాలేటి రామారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాడికొండ నరసింహారావు, ఆవుల నరసింహారావు, దర్శి భాస్కరరావు, బొంత సుబ్బారావు, చల్లా రామయ్య, ఎస్టీ కులాల సంఘం నాయకులు ధర్మా, జిల్లా నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు పులివర్తి శ్రీనివాసరావు, అంగిరేకుల ఆదిశేషు, చేజర్ల సతీష్, తాళ్ల వెంకటేష్ యాదవ్, గవిని కృష్ణమూర్తి, అశ్విని కుమార్, పఠాన్ రాజేష్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
శుక్రవారం 24 మార్చి 2023

దేశం గర్వించదగిన దేశభక్తుడు 'భగత్‌సింగ్'

ప్రజాశక్తి-మార్కాపురం

దేశం గర్వించదగ్గ దేశభక్తుడు.. విప్లవ వీరుడు.. యువతకు స్ఫూర్తి దాయకుడు.. సర్దార్ భగత్‌సింగ్ అని మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్ కొనియాడారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మార్కాపురం ప్రెస్‌క్లబ్, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, ఎంపిజె, కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి డాక్టర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ మహనీయుడు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాలు రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ నాయకురాలు, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ ఆర్‌కెజె. రసింహారావు, సీనియర్ జర్నలిస్టు నూకని వెంకటరమణ, ఎంపిజె రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ రజాక్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మోహన్‌రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, సిఐటియు కార్యదర్శి పందీటి రూబెన్, బలుసుపాటి కాశయ్య, కెవిపిఎస్ నాయకుడు జవ్వాజి రాజు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ నాయకులు పి.లోకేష్, కార్తీక్, డివైఎఫ్‌ఐ పట్టణ నాయకులు ఏనుగుల సురేష్‌కుమార్, కె.భాస్కర్,కిరణ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు వి.సుదర్శన్ పాల్గొన్నారు. **ఒంగోలు కలెక్టరేట్ :** స్థానిక 60 అడుగుల రోడ్డు సెంటర్‌లో సిపిఎం 48, 49 శాఖల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంది నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి 49వ డివిజన్ శాఖ కార్యదర్శి వి. మాలకొండయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ ప్రతిజ్ఞ చేయించారు. కార్పొరేట్, మతోన్మాద, నిరంకుశ కోరలలో నలిగిపోతున్న భారతదేశానికి విముక్తి చేయటానికి ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా నివాళులర్పించాలన్నారు. మోడీ బంధంతో కార్పొరేట్ కంపెనీలకు రుణ మాఫీ లాభాలు సహజ సంపద దోపిడీ జరుగుతుందన్నారు. ప్రజలపై గ్యాస్, విద్యుత్ సంస్కరణల ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెంచు తున్నారన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని భగత్ సింగ్ స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు దారా వెంకటేశ్వర్లు, నాయకులు కె.గురుస్వామి, ధర్నాసి కోటేశ్వరరావు, ఎం.నారాయణ, టి.వీరయ్య, కె.రాజేశ్వరి, పి.విజయకుమార్, పి.రమణారెడ్డి, ఎస్‌కె.కాలేషా పాల్గొన్నారు. **మద్దిపాడు :** భగత్‌సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖాదేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగి పోతున్న భారత దేశాన్ని విముక్తి చేయడానికి సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు కాలం సుబ్బారావు, సిటియు మండలనాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు జె. వెంకట్రామి రెడ్డి, షేక్ ఖాసిం, జజ్జరవేణు బాబు పాల్గొన్నారు. **దర్శి :** భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాఖాకార్యదర్శి కెవి.పిచ్చయ్య కార్యకర్తల చేత భగత్‌సింగ్ ప్రతిజ్ఞను చేయించారు. బిసి హాస్టల్, ప్రశాంతిస్కూల్, పోతవరం ప్రాథమిక పాఠశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాండవ రంగారావు, కెవి.పిచ్చయ్య, కాలేబాషా, నారాయణ, అంజిబాబు, లక్ష్మి, సురేష్, బాజీ, జెస్సీపాల్, డి.వెంకటరెడ్డి పాల్గొన్నారు. **చీమకుర్తి :** యుటిఎఫ్,సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం సిఐటియు నాయకులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి చలువాది శ్రీనివాసరావు, జెవివి మండల అధ్యక్షుడు పివి. కోటేశ్వరావు, సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు ,రైతుసంఘం మండల కార్యదర్శి కె.న్నపురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెకంటేశ్వర్లు, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, యుటిఎఫ్ మండల నాయకులు చల్లా శ్రీనివాస్, పర్వతం భాస్కర్ పాల్గొన్నారు. **పామూరు** : బ్రిటీష్ వారిని గడగడలాడించిన వ్యక్తి భగత్‌సింగ్ అని సిపియం మండల కార్యదర్శి కె. మాల్యాద్రి తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ మాల్యాద్రి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి 11వ వార్డు మెంబరు షేక్ ఇస్మాయిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.శంకర్, గౌస్‌బాషా, బత్తుల నాగేశ్వరరావు, వీరనారాయణ, సిహెచ్.వెంకటేస్వర్లు, మహాదేవయ్య, అల్లాభక్షు, ఎం. విఠల్‌రావు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** మండల పరిధిలోని రామలింగారపురం గ్రామంలో సిఐటియు, కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక యూనియన్ నాయకులు జటికే రమేష్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు ఆర్.మాలకొండయ్య, కార్మిక సంఘ నాయకులు రాయళ్ళ లక్ష్మయ్య, బుసిరెడ్డి తిరుపతిరెడ్డి, రాయళ్ళ రమాదేవి, కాకర్ల నాగేశ్వరి, కొండేపోగు భాగ్యం, గజ్జల రాము పాల్గొన్నారు. **టంగుటూరు :** ఎందరో సమరయోధుల పోరాటాల ఫలితంగానే ఈరోజు మనం స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నామని, వారి త్యాగాలు ఎల్లప్పుడూ చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు కొనియాడారు. స్థానిక బొమ్మల సెంటర్‌లో భగత్ సింగ్ 92 వ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు భగత్ సింగ్ చిత్రటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ వేశపోగు మోజస్, సిపిఎం నాయకులు టంగుటూరి రాము, మల్లాల యానాది, టంగుటూరి వెంకట్రావు, కొల్లాబత్తిన శ్రీనివాసులు, ఎస్‌కె.శ్రీను, పి.శ్రీను పాల్గొన్నారు.

ఒంగోలులో నివాళులర్పిస్తున్న నాయకులు

మార్కాపురంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

దర్శిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ముగిసిన శతావధానం

ఒంగోలు కలెక్టరేట్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటీజన్స్ ఆధ్వర్యంలో ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన శతావధానం ఘనంగా ముగిసింది. శతావధాని డాక్టర్ బులుసు అపర్ణ అవధానంలో పాల్గొన్న వంద మంది పచ్ఛకుల పేర్లతోపాటు వారు ఇచ్చిన సమస్యలను వాటి పూరణ పద్యాలను ఏకధాటిగా ధారణ చేసి ప్రేక్షకుల కరతాళధ్వనులు, అభినందనలు అందుకున్నారు. అనంతరం జరిగిన విజయోత్సవ సభలో దిగ్విజయంగా శతావధానం పూర్తిచేసిన డాక్టర్ బులుసు అపర్ణను ఘనంగా సత్కరించి 'అవధానసురభి' బిరుదు ప్రదానం చేశారు. శతావధానానికి సంచాలకత్వం వహించిన గురు సహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్‌ను అవధాని నిర్వాహకులు సత్కరించారు. వ్యాఖ్యతగా వ్యవహరించిన భువనగిరి పురుషోత్తం, కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించిన కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, శతావధానంలో పాల్గొన్న వంద మంది పచ్ఛకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా చందమామ పిల్లల హాస్పటల్ వైద్యులు డాక్టర్ మురళీధర్‌రెడ్డి దంపతులు, కష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా హనుమంతరావు దంపతులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్ అధ్యక్షుడు నైనాల రామకష్ణ అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సభలో లయన్స్ క్లబ్ సభ్యులు తిరుపతిరెడ్డి, ఆత్మకూరు బ్రహ్మయ్య, మేడూరి శ్రీధర్, చిట్టెం రెడ్డి శ్రీనివాసరెడ్డి, మంగళగిరి నరసింహారావు, టంగా సాంబశివరావు, కోసూరి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి కసబిసి నాగేశ్వరరావు, కోశాధికారి సూరె ఏడుకొండలు, గడియారం సుబయ్యశర్మ పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డ్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్ పర్సన్ ఉప్పుగుండూరి శ్రీనివాస ప్రసాదు గురువారం ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరకల్పించేందుకు ప్రభుత్వం శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటా శనగలను రూ.5,335కు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ ఈకార్యక్రమంలో ఎఒ పి.వెంకట్రావు, రైతుసంఘం నాయకులు జి. బసవపున్నయ్య సొసైటీ మాజీ అధ్యక్షుడు మక్కెన బాబూరావు, సిఇఒ కోటేశ్వరరావు, చెన్నుపాటి వెంకట్రావు, కోఆపరేటివ్ బ్యాంకు మేనేజరు శ్రీనివాసరావు, సూపర్ వైజర్ కోట రమేష్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది సోని, స్రవంతి పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

చీమకుర్తి : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఒ ఇవాంజలీన్ తెలిపారు. మండల పరిధిలోని నిప్పట్లపాడు,అయ్యపరాజు పాలెంలో గర్భిణులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టిహారం, చిరుధాన్యాలు వల్ల కలిగే ఉపయోగాలు, ఆకుకూరలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి. నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

జాతీయ సేవాపథకంపై అవగాహన

కొత్తపట్నం : మండల పరిధిలోని అల్లూరుగ్రామంలో రైతులుకు జాతీయ సేవా పథకం మరియు పర్యావరణ పరిరక్షణపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ పి. రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు స్వచ్ఛభారత్, పర్యావరణ పరిశుభ్రత , హనీ చేసే కలుపు మొక్కల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ రవిబాబు, డాట్ సెంటర్ శాస్త్రవేత్త వరప్రసాద్, వైస్ సర్పంచి సుబ్బారెడ్డి, ఎంపిటిసి శాంతారావు, గ్రామ కార్యదర్శి రామారావు, ఎఒ మోహన్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ శోభ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ,గ్రామ వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి- కొండపి

ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసుకునేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధకాండను ఖండిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరించినప్పుడు ప్రజా ప్రతిఘటన తప్పదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రోడ్‌షోలు, ప్రదర్శనలు, సభలు నిర్వహించు కోకుండా నిషేదిస్తూ తెచ్చిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిగా ఆ జీవోను కొనసాగించే చర్యలకు పాల్పడుతున్నదని అన్నారు. జీవో 1ని రద్దు చేయాలని చలో విజయవాడకు ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. అయితే చలో విజయవాడలో పాల్గొనవద్దని ముందు రోజు నుంచే ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాలా అంజయ్య, నెరుసుల వెంకటేశ్వర్లు, కెవి. మస్తాన్, ఊసా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, బడుగు వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, జి.బాలనాగయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఉబ్బ వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు, టి.సుజాత పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

కరపత్రం ఆవిష్తున్న కూలీలు

ఉపాధి చట్టం నిర్వీర్యానికి కుట్ర : సిపిఎం

పామూరు : ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వై. వీరనారాయణ తెలిపారు. ఉపాధి హామీ చట్టరక్షణ కోసం వచ్చే 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సంబంధించి కరపత్రాన్ని గురువారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వీరనారాయణ మాట్లాడుతూ కష్టజీవుల కడుపు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను వ్యవసాయ కార్మిక సంఘం నిత్యం ప్రతిఘటిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి చట్టాన్ని కాపాడకోవాలన్నారు. ఉపాధి కూలీలందరూ పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, కొండమ్మ, పద్మ, వనజ, అంకమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

విచారణ సరే..చర్యలేవీ..?

- శింగరాయకొండ పంచాయతీలో అవినీతిపై తేలని చర్యలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. కలెక్టర్ స్పందించి అవినీతిపై విచారణ జరిపించి నివేదికను తెప్పించుకున్నారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేక పోవడం శింగరాయకొండలో చర్చగా మారింది. శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన బి.అశోక్ అనే వ్యక్తి అవినీతిపై జిల్లా కలెక్టర్‌కు గత ఫిబ్రవరిలో స్పందనలో ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని విచారణ జరిపించాలని ఆదేశించారు. డిపిఒ ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి పద్మను విచారణ అధికారిగా నియమించారు. పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, జూనియర్ అసిస్టెంట్ శైలజా, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్‌ను విచారించారు. అదేవిధంగా ఇఒఆర్‌డి అంజలీదేవిని కూడా విచారించారు. గ్రామపంచాయతీ నిధుల డ్రా గురించి అడిగి తెలుసుకున్నారు. నిధులు డ్రా చేసే సమయంలో స్టాక్ రిజిస్టర్, క్యాష్ బుక్‌లో ఎంట్రీలు సరిగా లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. గతంలో పనిచేసిన అధికారుల పేరుతో రూ. 13,91, 071

పంచాయతీ కార్యాలయం ఇదే

ఎలాంటి స్టాక్, పంచాయతీ తీర్మానం లేకుండా పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, సర్పంచ్ తాటిపర్తి వనజా సిఎఫ్ఎంఎస్ డ్రా చేసినట్లుగా డిఎల్‌పిఒ పద్మ తమ నివేదికలో వెల్లడించారు. మరికొంత నగదుకు సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని విచారణ సమయంలో అధికారులు చూపించలేదని నివేదికలో పేర్కొన్నారు. గతంలో పనిచేసిన కార్యదర్శి రామ్మోహన్ రూ. 4.444 వేల రూపాయలకు సామాగ్రి కొన్నట్లు నిధులు డ్రా చేశారని, కార్యదర్శి రామ్మోహన్ మాత్రం సామగ్రి కొనలేదని రాతపూర్వకంగా ఇచ్చినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇఒఆర్‌డి అంజలీదేవి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా పనిచేసిన సమయంలో రూ. 5,67,281 సామగ్రి కొనుగోలు చేసినట్లు తెలిపారు. విచారణ సమయంలో ఇఒఆర్‌డి అంజలీదేవి తాను ఇన్‌ఛార్జి కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఎలాంటి సామగ్రి కొనుగోలు చేయలేదని రాతపూర్వకంగా తెలియజేశారు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రూ.84, 000 వేలు డ్రా చేసి ఉండగా దానికి సంబంధించి కూడా రికార్డులు చూపించలేదని తెలిసింది. డిఎల్‌పిఒ విచారణకు వచ్చిన సమయంలో పంచాయతీకి సంబంధించిన డబ్బులు డ్రా చేసిన రసీదులు తప్ప, అందుకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవు. ఈమేరకు ఒంగోలు డిపిఎల్ఒ పద్మ జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డికి నివేదిక సమర్పించారు. పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, జూనియర్ అసిస్టెంట్ శైలజా, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్ అవినీతి కారకులని వారిపై పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. ఈ నివేదికను ఈనెల 15న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరింది. చర్యలు ఎప్పుడోనని చర్చించుకుంటున్నారు.

వారం రోజుల్లో చర్యలు : ఎంపిడిఒ

ఎంపిడిఒ షేక్ జమీఉల్లా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇఒఆర్‌డి అంజలీదేవితో సమావేశం నిర్వహించారు. పంచాయతీలో చోటు చేసుకున్న పరిమాణాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తెలిపారు. తూతూ మంత్రం నివేదికలు ఇస్తే ఇలాగే కాలం గడిచిపోతుందని, పూర్తిస్థాయి నివేదిక అందజేయాలన్నారు. నివేదికను బట్టి తాను జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ పంపి గ్రామపంచాయతీలో జరుగుతున్న విషయాల గురించి చర్చిస్తామన్నారు. నివేదికపై వారం రోజులో చర్యలు తీసుకునేలా చూస్తామని ఆయన తెలిపారు.

'నాడు-నేడు' పనులు పరిశీలన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని ముప్పలపాడు హైస్కూల్‌లో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపిడిఒ జివి. కృష్ణారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఆయన మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం సచివాలయా పరిధిలో చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని మాలపాడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో 6,7,8, తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.సుభాషిణి తెలిపారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తుకోవచ్చునని తెలిపారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడిమానేసినవారు), ఎస్.సి,ఎస్‌టి, బిసి, మైనారిటీ, బిపి ఎల్ బాలికలు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసంగా పరిగణిస్తామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో చూడవచ్చని పేర్కొన్నారు. సందేహాలు ఉంటే 9010638151 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

75 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు బోర్డుకు మండల పరిధిలోని దావగూడూరు, చింతలపాలెం గ్రామాలకు చెందిన రైతులు 841 పొగాకు బేళ్లను గురువారం అమ్మకానికి తెచ్చారు. అందులో 766 బేళ్లు అమ్ముడుపోయాయి. వివిధ కారణాల చేత 75 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.171 నమోదైనట్లు ఎఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో ఐసిఐసిఐ బ్యాంకు వారి ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 30 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. అందులో 9 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను బ్యాంకు హెచ్ఆర్ మేనేజర్ జె.వెంకట్, విద్యాసంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి, ప్రిన్సిపల్ రవిబాబు అభినందించారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని నెక్కంటి, ఇష్టకామేశ్వరి చెంచుగిరిజన గూడెల్లో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ పి.చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లునాయక్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచుగిరిజనులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటేశ్వర్లునాయక్, ఎస్ఎం.బాషా, జానారెడ్డి, సుజాత, మాధవీలత, జ్యోతిరాణి, కొండయ్య, అంజమ్మ, సిహెచ్‌డబ్బు గుర్రం బయమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

ప్రపంచ జల దినోత్సవం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

భూగర్భ జలాలను పెంచేందుకు రిలయన్స్ పౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ సహకారంతో చెక్‌డ్యాముల నిర్మాణాలు, చెరువు కట్టలను బలోపేతం చేస్తున్నట్లు రిలయన్స్ పౌండేషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి బాబూరావు తెలిపారు. ప్రపంచ జల దినోత్సవము సందర్భంగా జడ్‌పిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది స్కూల్, విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దర్శనం యోహాన్, రిలయన్స్ పౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ కోఆర్డినేటర్ కె.జీషా, ప్రతినిధులు ఎ.జగన్,మోహన్‌రెడ్డి, కె.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వామికి పరామర్శ

ప్రజాశక్తి-టంగుటూరు

ఇటీవల శాసన సభలో వైసిపి ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విమర్శించారు.

ఎమ్మెల్యే స్వామిని పరామర్శిస్తున్న నాయకులు

అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామిపై దాడి జరిగిన నేపథ్యంలో నియోజక వర్గ పరిధిలోని టిడిపి నాయకులు బుధవారం ఎమ్మెల్యేను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ సభలో వైసిపి ప్రజాప్రతినిధుల అక్రమాలపై ప్రశ్నిస్తుంటే ఓర్వలేక భౌతిక దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ పోడియం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపు తుంటే ఎమ్మెల్యే ఎమ్మెల్యే సుధాకర్ బాబు తనపై దాడికి పాల్పడ్డారు. వైసిపి అధికారం లోకి వచ్చిన నాటి నుంచే రాష్ట్రంలో దాడుల సంస్కృతి హెచ్చుమీరిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమ్మినేని వెంకట్రావు, పిడికిటి యలమంద, షేక్ బ్రహ్మయ్య, పిడుగురాళ్ల సురేష్ బాబు, డాలు వెంకట్రావు, కాకుమాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హోమియో వైద్యసేవలు అభినందనీయం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

దర్శిలో డాక్టర్ బాషా హోమియో క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. రాష్ట్ర షేక్ కార్పోరేషన్ డైరెక్టరు డాక్టర్ ఎస్ఎం బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాషా హోమియో క్లినిక్ మరియు అంబులెన్స్‌ను కురిచేడు రోడ్‌లోని

హోమియో క్లినిక్‌ను ప్రారంభిస్తున్న వెంకాయమ్మ

ప్రజావైద్యశాల వద్ద బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శిలో హోమియో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో హోమియో క్లినిక్ ఏర్పాటు అభినందనీమన్నారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజావైద్యశాల అధినేత జమాల్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు సోము దుర్గారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, నాయకులు చింతలపూడి శ్రీనివాసరెడ్డి, బాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు సత్కారం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో గురువారం ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులను సత్కరించి వారిపై తమకున్న ప్రేమను చాటుకున్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థినులు

ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ బిడ్డల ఆప్యాయతకు భావోద్వేగానికి లోనై తమ బిడ్డలను గుండెలకు హత్తుకునే వంటి సన్నివేశాలు మానవీయ బంధాలు ప్రస్ఫుటింపజేసాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు లక్ష్మణ్, ఆకాడమిక్ డీన్ శ్రీనివాసరావు మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాల్లొ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టి సమాజానికి బలమైన శక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఒ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ప్రధానో పాధ్యాయులు శేషారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు గర్వపడేలా మంచి మార్కులు సాధించి చాల్నారు. 100శాతం మంచి ఫలితాలు సాధించి గురువులకు గురుదక్షిణగా ఇవ్వాలన్నారు. మండలంలోని టాపర్స్‌గా వచ్చిన ముగ్గురికి ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంఇఒ రూ.5116 బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఎ పరీక్షల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన తేహసీన్(563)

కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

తల్లి షబానా, 2వ ర్యాంకర్ పూర్ణచంద్ర తండ్రి రాములు, 3వ ర్యాంకర్ శేషయ్య తండ్రి వెంకటేశ్వర్లును సన్మానించారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు శేషారావు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, నందగోపాల్, ప్రసాద్ పోలయ్య, బాలూనాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులపై ప్రజలు పోరాడాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి
- భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులు

ప్రజాశక్తి-చీరాల

కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పేరాలలోని సిఐటియు కార్యాలయంలో చీరాల ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చిన్న వయసులోనే ప్రాణాలర్పించాడని అన్నారు. సహచరులు రాజుగురు, సుఖదేవ్‌లు కూడా భగత్‌సింగ్‌తో పాటు ఉరి తీయబడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు దేశంలో ఉన్న కార్పొరేట్ శక్తులపై ప్రజలంతా కలిసి పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై ప్రజలంతా పోరాడాలని అన్నారు. ముందుగా కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై పని చేస్తామని, కార్మికవర్గ నాయకత్వంలో సమసమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు టి సుభాషిణి, ఎన్ లక్ష్మి, వి కోటేశ్వరమ్మ పి రేఖా ఎలిజబెత్, వి భారతి, ఎమ్ పార్వతి, కె సాయినాగలక్ష్మి, సాయి లక్ష్మీ, పావని, బి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ వర్ధంతిని పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, పట్టణ నాయకులు కె ఆశీర్వాదం, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్పొరేట్ శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఆనంతరం సీపీఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్, మాట్లాడుతూ ప్రజాసంఘాల నాయకులు కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికి కదిలి పని చేస్తామని, కార్మికవర్గ నాయకత్వంలో సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. దేశం కోసం, ప్రజల కోసం సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి నిస్వార్ధంగా నిజాయితీగా ప్రజల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చిన్న వయసులోనే ప్రాణాలర్పించాడని అన్నారు. సహచరులు రాజుగురు, సుఖదేవ్‌లను కూడా భగత్‌సింగ్‌తో పాటు ఉరి తీశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు, ఎం సూర్య ప్రకాష్, డి శ్రీనివాసరావు, జి దానియేలు, నవీన్, యూ రామకృష్ణ, అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

బాపట్ల: దేశం కోసం పిన్నవయసులో బ్రిటీష్ వారికి ఎదురొడ్డి ఉరికొయ్యలెక్కిన మహాయోధుడు భగత్‌సింగ్ త్యాగం నిరుపమానమైందని వెలుగు ఏపీఎం డి సురేష్ అన్నారు. గురువారం భగత్‌సింగ్ 93వ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో విద్యా వనరుల కేంద్రం వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాల కోసం పాటుపడడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పీసీ సాయిబాబు, న్యాయవాదులు జమ్మద్ బాషా, తమలపాకుల భాస్కరరావు, కొర్నేయలు, నాగేశ్వరరావు, సురేష్, లక్ష్మి పాల్గొన్నారు.

చిన్నగంజాం: భగత్‌సింగ్ 92వ వర్ధంతి తన పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భగత్‌సింగ్ దేశం కోసం ప్రాణాలర్పించి అమరుడయ్యాడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు నేటి యువత దేశం కోసం పనిచేసిన యోధుల చరిత్రలను గుర్తించి తాడిత పీడిత ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జివి రాంప్రసాద్‌రెడ్డి, డి రాఘవులు, సూర్యచంద్ర ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం సర్దార్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో భగత్‌సింగ్ కీలక పాత్ర వహించారని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, సిఐటియు నాయకులు జి సుధాకర్, యూటీఎఫ్ నాయకులు వి సురేష్, పాఠశాల హెచ్ఎంలు రామకోటేశ్వరరావు, ఎంపి వెంకట్రావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు(కొల్లూరు): సర్దార్ భగత్‌సింగ్ 96వ వర్ధంతిని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొల్లూరు ఐటిఐ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు చేతుల మీదుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల నుంచి, మతోన్మాదం నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు యువత నడుం బిగించాలని కోరారు. భగత్‌సింగ్ ఆశయానికి అను గుణంగా పనిచేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో సర్దార్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ నాడు స్వతంత్రం కోసం ఈస్ట్ ఇండియా కంపెనీ వారిపై పోరాటం చేయవలసి వచ్చింది. నేడు అదానీ కంపెనీ వారి నుంచి విముక్తి కోసం పోరాటం చేయవలసి వస్తుందని అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో మనం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం ముస్లిం మైనారిటీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సర్దార్ ఖాన్, వైకుంఠం, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: భగత్‌సింగ్ 92వ వర్ధంతి వేడుకలను గురువారం నిజాంపట్నంలోని స్థానిక ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ నిజాంపట్నం మండల అధ్యక్షులు ఎస్ శివశంకర్ మాట్లాడారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్రంలోని మోడీ మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై ప్రజలు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్సూరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం అధికారుల సందర్శన

ప్రజాశక్తి-నిజాంపట్నం

మండలంలోని గరువుపాలెం గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి సందర్శించి సిబ్బంది హాజరు పట్టి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను, నియమాలను అనుసరించాలని, సేవల్లో పారదర్శకత పాటించాలని సిబ్బందికి సూచించారు. అంతా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. ఫిర్యాదుల సేకరణ, పరిష్కారంలో అలసత్వం వద్దని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. గరువుపాలెంలో నిర్మాణంలో ఉన్న నూతన సచివాలయ భవనం ను పరిశీలించారు. అలాగే అడవులదీవి ప్రభుత్వ పాఠశాలను తహశీల్దారు శ్రీదేవి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నం భోజనం, పాఠశాలలోని టాయిలెట్స్ తాగునీరు వసతులను, డిజిటల్ క్లాస్ రూమ్‌ను విద్యార్థుల్ని పాఠశాల యొక్క భోజన వసతులను ఇతర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి సహనం ఉండాలి

ప్రజాశక్తి-రేపల్లె: సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు సచివాలయ సిబ్బంది సహనంతో కూడిన సేవలను అందించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ చెప్పారు. మండలంలోని కైతేపల్లి గ్రామ పంచాయతీలోని ఎంపీపీ, యుపిఎస్ పాఠశాలలు, సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను చిరునవ్వుతో స్వాగతించి అర్జీలను స్వీకరించాలన్నారు. పరిష్కారం పొందని సమస్యలను ఉన్నతాధి కారులకు తెలియజేసి పరిష్కారాలకు మార్గాలు చూపాలన్నారు. స్పందన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

వేరుశనగ పొలాల పరిశీలన

ప్రజాశక్తి-నగరం

పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

మండలంలోని ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంతో దెబ్బతిన్నటువంటి వేరుశనగ పొలాలను గురువారం అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. మండలంలో 2 వేల ఎకరాల్లో వేరుశనగ సాగు చేయగా పంట 70 రోజుల నుంచి 90 రోజుల మధ్యకాలంలో ఉన్నదని చేతికి అందే సమయానికి వర్షం ప్రభావంతో పంటలు దెబ్బ తిన్నాయని రైతన్నలు అధికారుల వద్ద ఆవేదన చెందుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో అధిక వర్షాల వలన దెబ్బ తిన్న వేరుశనగ పొలాలను వ్యవసాయాధికారులు మరియు శాస్త్రవేత్తలు పరిశీలించారు. డిటిసి, డిఆర్‌సి నుంచి వచ్చిన ఎం విజయ నిర్మల, శాస్త్రవేత్త డాక్టర్ కె మృదుల పంట పొలాల్లో రైతులతో కలిసి వేరు శనగ పంటను పరిశీలించారు. వేరుశనగ సాగులో ఎకరానికి రూ.70 వేల నుంచి రూ.80 వేల ఖర్చు అయ్యిందని, వర్షపు నీటిలో నాని కాయలు కుళ్లిపోయాయని రైతులు తెలిపారు. పొలాలను దెబ్బతిన్న వివరాలు, ప్రజల అభిప్రాయాన్ని జిల్లా అధికారులకు తెలియచేసి తగిన న్యాయం చేస్తామని అన్నారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ వేరుశనగ, అపరాల పంటలలో అధిక వర్షపు నీరు చేరి ఉంటే నీటిని తొలగించి పైరుపై లీటరు నీటికి పది గ్రాముల అన్నబేధి, ఒక గ్రాము నిమ్మ ఉప్పు, పది గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. మొక్కజొన్న మరియు జొన్న పంటలలో వర్షపు నీటిని తొలగించి పంటలో ఒక బస్తా యూరియా అర బస్తా పొటాష్ పొలంలో వేయవలెనని సూచించారు. మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు, ఏఈవో ఎం శ్రీనివాసరావు వివిఎఎన్ కిరణ్మయి గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాతి మండపం పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అద్దంకి: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ ఏర్పాటుచేసిన తరువాత దేవస్థానం అభివృద్ధి దాతల సహకారంతో నిర్విరామంగా సాగుతోంది. ఈ క్రమంలో గురువారం సింగరకొండ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలు తీసుకొని దేవస్థానం వద్ద రాతి మండపం ఏర్పాటు చేయాలనే నిర్ణయంతో దేవస్థానం అధికారులు, దాతల సహకారంతో ఆ అభివృద్ధి పనులను కోట శ్రీనివాస్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి సుభద్ర, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ, భక్తులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల: జిల్లా కేంద్రమైన బాపట్ల కంకటపాలెం రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్‌ను బుధవారం బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ప్రారంభించారు. పట్టణ ప్రజలకే గాక గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ బంకు పెట్రోల్, డీజిల్ అవసరాలను తీరుస్తుందన్నారు. కార్యక్రమంలో కోకి రాఘవరెడ్డి, సిఐ కృష్ణయ్య, బంకు నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు పంగులూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పంగులూరు: పంగులూరు గ్రామంలో, ఈ నెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు ఇంకొల్లు సురక్ష హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాంబయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ వ్యాధులకు, షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పంగులూరు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

చిరుధాన్యాలతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి-యద్దనపూడి: యద్దనపూడి గ్రామ చాకలి బజారు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ సుజాత అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచి వరేరు రేణుకా బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుంది అని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం షకీలా భాను, ఐఆర్‌టి ఉపాధ్యాయుడు హరికృష్ణ, బి జ్యోతి, ఆషా కార్యకర్త శోశారాణి, పి ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవరాణి, హేమలత, తల్లులు గర్భిణులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల విజయోత్సాహం

ప్రజాశక్తి-పంగులూరు: శాసనసభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో గురువారం సాయంత్రం పంగులూరు లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విజయోత్సవం జరిపారు. టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిందని తెలియడంతోనే కార్యకర్తలు పంగులూరు సెంటర్లో బాణాసంచా పేల్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, కార్యకర్తలు మేడ సుబ్బారావు, పోదా రామాంజినేయులు, చౌదరిబాబు, రాజేష్, బుల్లోడు, జగన్నాథం సుబ్బారావు, చిలుకూరి నాగేశ్వరరావు, చిలుకూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం

ప్రజాశక్తి-నిజాంపట్నం: ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి సహకారంగా నిలబడితే ప్రయోజకులవు తారని ఉమ్మడి జిల్లా గుంటూరు జిల్లా పల్లవి సేన జిల్లా అధ్యక్షులు మోపిదేవి నాగరాజు అన్నారు. ఆయన అధ్యక్షతన మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గత సంవత్సరంలో పదో తరగతిలో ఎక్కువ మార్కులు సంపాదించుకున్న విద్యార్థినులకు నగదు పురస్కారం కొత్తపాలెం గ్రామ సర్పంచి కొక్కిలిగడ్డ రవి చేతుల మీదుగా అందించారు. ఉగాదిని పురస్కరించుకొని కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 1. కొల్లాటి ఈశ్వరి -(572) 2. మోక్ష నందిని -(559) 3. స్నేహశ్రీ -(548) లకు నగదు, నాలెడ్జి బుక్స్ అందజేశారు.

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ఏరువాక కేంద్రాన్ని

ఒంగోలులో కొనసాగించాలి

- రైతు సంఘాల నేతలు డిమాండ్
- కలెక్టరేట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రాన్ని (ఏరువాక కేంద్రం) ఒంగోలు లోనే కొనసాగించాలని పలువురు రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నర్సా రావుపేటకు తరలించిన ఏరువాక కేంద్రాన్ని ఒంగోలు కొనసాగించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి, అధికారులను కోరినా సరైన హామీ లభించకపోవటంతో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ నర్సరావుపేటలో ఏరువాక కేంద్రాన్ని ఏర్పాటు చేయటంతో తూర్పు ప్రకాశం, బాపట్ల జిల్లా వాసులు ఈ కేంద్రానికి దూరం కావాల్సి వస్తుందని చెప్పటంలో సందేహం లేదన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, సంఘ నాయకులు జుజ్జూరి జయంతిబాబు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి, ఏరువాక సలహా కేంద్రం సభ్యుడు మండవ శ్రీనివాసరావు, జామాయిల్, సుబాబుల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వీరారెడ్డి, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు పాల్గొన్నారు.

5న 'చలో ఢిల్లీ' కరపత్రం విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక మహాప్రదర్శనకు రైతాంగం వేలాదిగా తరలిరావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఛలో ఢిల్లీ' కరప్రతం గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. కరపత్రం విడుదలచేసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఎస్కె మాబు, సహాయ కార్యదర్శి జజ్జూరి జయంతిబాబు, నాయకులు నల్లూరి కృష్ణయ్య ఉన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

31న పర్చూరులో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-పర్చూరు, బాపట్ల జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కల్పన వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31న పర్చూరు బి.ఎ.ఆర్ అండ్ టి.ఎ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి జి. సుధాకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కె.విజయ కష్ణన్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు గోడపత్రికను ఆవిష్కరించారు. నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీయువకులు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు బహుళ జాతీయ కంపెనీలు హాజరవుతున్నాయని, జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ 10 వేల నుంచి రూ 35 వేల వరకు ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళా కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ టి ఐ, డిప్లమో మరియు ఏదైనా డిగ్రీ, బి.టెక్, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విభాగముల వరకు చదువుకున్న, 18-35 ఏళ్ళ వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని జిల్లా ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ డి.రమేష్‌బాబు తెలిపారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పంచమర్తి అనురాధ విజయం సాధించటంతో మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద జరిగిన సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి..
- ప్రజాశక్తి, కనిగిరి

'ఉపాధి'ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కొండపి

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఉపాధి హామీ చట్ట రక్షణకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం గురువారం కొండపిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో కూలీలు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వం కావాలనే సంక్షోభంలోకి నెడుతుందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఏప్రిల్ 5 నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కెజి. మస్తాన్, ఊసా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, బడుగు వెంకటేశ్వర్లు, జి.బాలనాగయ్య, కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



భగత్‌సింగ్‌కు బాపట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

భగత్‌సింగ్ పోరాటపటిమను

నేటి యువత అలవర్చుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి-బాపట్ల

విప్లవవీరుడు భగత్‌సింగ్ పోరాట పటిమ, ప్రశ్నించేతత్వాన్ని నేటి యువత అలవర్చుకోవా లని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ జయంతి సందర్భంగా బాపట్లలో ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి. కష్ణమోహన్ అధ్యక్షత వహిం చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిహెచ్. మజ్ందర్, నాయకులు కె.శరత్, నూతలపాటి కోటేశ్వరరావు, వై.భాస్కర్‌రావు, వెలగా శివరామయ్య పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక లాయర్‌పేట వద్ద భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు ససంత్, హేమంత్, డివైఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, దానియేలు, పాల్గొన్నారు

కనిగిరి: అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు పివి శేషయ్య తెలిపారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీకళాశాలతో పాటు మండలంలోని లింగారెడ్డిపల్లి, కంచర్లవారిపల్లి, చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో భగత్ సింగ్ వర్ధంతిని పురష్కరించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఒంగోలులో కొవ్వొత్తులతో ప్రదర్శన

వారం రోజుల్లో రూ.31 కోట్ల వసూళ్లు

- నగరపాలక సంస్థకు వసూలు కావాల్సిన ఆస్తి పన్ను లక్ష్యం
- బృందాలుగా ఏర్పడి పన్నుల వసూళ్ల కోసం అధికారుల కసరత్తు
- నేడు నగరంలో మేయర్, కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ ఆర్థిక సంవత్సరం మరో వారం రోజుల్లో ముగయనుంది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి ఆస్తి పన్ను, నీటి పన్నులను రాబట్టేందుకు కార్పొరేషన్ అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. వారం రోజుల్లో వసూళ్ల లక్ష్యం భారీగా ఉండటంతో కార్పొరేషన్ యంత్రాంగంతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను రంగంలోకి దించారు. పన్ను బకాయి ఉన్న వారిని ప్రతిరోజూ వెళ్లి కలుస్తున్నారు. పెద్దమొత్తంలో చెల్లించాల్సిన వారికి రెడ్ నోటీసులు కూడా ఇచ్చారు. ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన వారిని గుర్తించి నేరుగా కమిషనరే వెళ్లి కలుస్తున్నారు. కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సచివాలయాల వారీగా సమీక్షలు పెట్టి సిబ్బందికి, వాలంటీర్లకు పన్నుల వసూళ్ల మీద దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సంవత్సరం మొత్తంగా నగరంలో 60898 అసిసెమెంట్లకు గాను కార్పొరేషన్ పన్ను వసూళ్ల లక్ష్యం రూ.55.35కోట్లు. అందులో ఇప్పటివరకు వసూలైంది. కేవలం రూ.24.67 కోట్లు మాత్రమే. ఇంకా సుమారు రూ.31 కోట్లు వసూలు కావాల్సి ఉంది. నీటి పన్ను సుమారు రూ.8 కోట్ల వరకు పెండింగ్‌లో ఉంది. వెరసి ఆస్తి పన్ను, నీటి పన్ను ఒకాయిలు కార్పొరేషన్‌కు సుమారు రూ.39 కోట్లు వసూలు కావాలి. నీటి పన్ను చెల్లింపులు కాస్త ఆలస్యం అయినా నెలాఖరుకు ఆస్తి పన్నుల వసూళ్లలో పురోగతి ఉండాలనే లక్ష్యంతో అధికారులు సిబ్బందిని రంగంలోకి దించారు. కొన్ని చోట్ల మొండి బకాయి దారుల ట్యాప్‌లను కత్తిరిస్తున్నారు. పాత బకాయిలు సుమారు రూ.14 కోట్ల వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నెలాఖరులోపు ఏకమొత్తంలో పన్నులు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఉదాహరణకు ఒక అసిసెమెంట్‌కు సంబంధించి సుమారు రూ.లక్ష అస్సలు, రూ.30 వేలు వడ్డీ ఉంటే వారు ఒకేసారి రూ.లక్ష చెల్లిస్తే సరిపోతుంది. రూ.30 వేలు రాయితీ పొందుతారు. నెలాఖరులోపు ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ఇస్తామని విస్తృతంగా ప్రచారం చేసినా పన్నులు చెల్లించాల్సిన వారిలో పెద్దగా కదలిక లేనట్లు అధికారులు భావిస్తున్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఈపాటికే మైకు ప్రచారం, చెత్త వాహనాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. నేడు మేయర్, కమిషనర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బందితో భారీ ర్యాలీ చేయనున్నారు. ఈ ర్యాలీ ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయం నుంచి ప్రారంభమై కర్నూలు రోడ్డు ప్లైఓవర్ వరకు జరగనుంది. ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను, నీటి పన్నులు చెల్లించి, నగర అభివృద్ధికి సహకరించాలనే నినాదంతో ఈ ర్యాలీ చేపట్టనున్నారు.

శ్రద్ధాంజలి.

మంచితనానికి మారుపేరుగా, కల్మషం లేని మనిషిగా, కుటుంబ ఉన్నతి కోసం శ్రమించి, మాకందరికీ మార్గదర్శక నిలిచిన, శ్రీమతి సరికొండ లక్ష్మీ గారు మమ్మల్ని విడిచి వెళ్ళటం బాధాకరం. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ....

కీ.శే. శ్రీమతి సరికొండ లక్ష్మీ గారు
జననం : 01-01-1965 మరణం : 14-03-2023

భర్త:- సరికొండ అప్పలరాజు.
రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్.
కుమారుడు:- సరికొండ సునీల్ కుమార్ (గవాస్కర్ రాజు).
కోడలు : జయలక్ష్మి దేవి.
కుమార్తె : చల్లగాలి ఉషారాణి.
అల్లుడు : చల్లగాలి రవిచంద్ర శేఖర్ రాజు.
మరియు మనుమలు, మనుమరాళ్లు.

గమనిక:- ఈనెల 24వ తేదీ, శుక్రవారం బైటమంజులూరులోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును